నిధులున్నా.. పనులు సున్నా

- రామన్నపేట బస్టాండ్ ఆవరణలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు
- టెండర్లు పూర్తయి ఆరునెలలవుతున్నా ప్రారంభం కాని పనులు
- ప్రాంగణంలో కంకర తేలి ఉండడంతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు


కంకరతేలి గుంతలమయంగా మారిన రామన్నపేట బస్టాండ్ ఆవరణ

రామన్నపేట : రామన్నపేట బస్టాండ్ ఆవరణలో సీసీరోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు మంజూర య్యాయి. ఆరునెలల క్రితమే టెండర్లు కూడా పూర్తయ్యాయి. అయితే నేటికి ఆ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. టెండర్ల ప్రక్రియ కూడా పూర్త యింది. మంజూరైన నిధులతో 800 చదరపు మీటర్ల విస్తీర్ణంలో సీసీ వేయాల్సి ఉంది. పట్టణంలో జరుగు తున్న రోడ్డు విస్తరణ, డ్రైన్ నిర్మాణ పనులు, కాం ట్రాక్టర్ ఇతర ప్రాంతాల్లో పనులు చేపట్టడంతో బస్టాండ్ ఆవరణలో సీసీరోడ్డు వేసేందుకు జాప్యం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.

కంకరతేలి అధ్వానంగా..

చిట్యాల–భువనగిరి రోడ్డును ఆనుకుని ఉన్న రామ న్నపేట ఆర్టీసీ బస్టాండ్‌ను 1986 జూలై 10న అ ప్పటి రోడ్డు రవాణాశాఖ మంత్రి కుందూరు జా నా రెడ్డిప్రారంభించారు.యాదగిరిగుట్ట డిపోప రిధిలోకి వచ్చే రామన్నపేట బస్టాండ్ గుండా నల్లగొండ, నార్కట్‌పల్లి, యాదగిరిగుట్ట డిపోలకు చెంది న ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. నిత్యం వందల మంది ప్రయాణికులు ఈ బస్టాండ్ గుండా రా కపో కలు సాగిస్తుంటారు. అయితే బస్టాండ్ ఆవర ణలోని సగభాగం వరకు 2012లో సీసీ రోడ్డు నిర్మించారు. మిగిలిన సగభాగం కంకర తేలి అధ్వా నంగా ఉండడంతో పాటు గుంతలు ఏర్పడ్డాయి. బస్టాండ్ ఆవరణ సగభాగం కంకర రాళ్లు తేలి ఉండ డంతో బస్టాండులోకి వచ్చే ప్రయాణికులకు నడవ డానికి వీలు లేకుండా తయారైంది. బస్టాండ్ ప్రాం గణంలోకి వచ్చే వృద్ధులు, చిన్నపిల్లలు, దివ్యాంగు లు కింద పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. బస్సు టైర్లకింద నుంచి కంకరరాళ్లు ఎగిరి పడుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందు లు పడుతున్నారు. సీసీ నిర్మాణం పూర్తయితే బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత మెరుగుపడుతుం దని ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోతాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అధికారులు స్పందించి వీలయినంత త్వరగా సీసీరోడ్డు వేయిం చాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు తొలగిపోతాయి



వేల మంది ప్రయాణికులతో బస్టాండ్ ఆవరణ నిత్యం రద్దీగా ఉంటుంది. బస్టాండ్ ప్రాగణంలో సగం వరకే సీసీ ఉన్నది. మిగిలిన సగభాగం కంకర తేలింది. దీంతో బస్సులు వచ్చి పోయేటప్పుడు కంకరరాళ్లు ఎగిరి పడుతున్నాయి. బస్టాండ్‌కు వచ్చే పాదాచారులు కం కరపై నడవలేక ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణమైతే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి.

– బావండ్లపల్లి సత్యం, దుకాణదారుడు. రామన్నపేట

త్వరలో పనులు ప్రారంభిస్తాం

బస్టాండ్‌లో సీసీ వేయడానికి నిధులు మంజూరయ్యాయి. టెండర్ల ప్రకియ ముగిసింది. పనుల్లో చేపట్టడంలో కొంత ఆలస్యమైనప్పటికీ, పనుల్లో నాణ్యత లోపించకుండా జాగ్రత్తలు తీసుకుంటాం . కొంత మేర మెటీరీయల్‌ను కూడా సమకూర్చుడం జరిగింది. వారం రోజుల్లో పనులు ప్రారంభమవుతాయి.

– రంగా, అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్టీసీ

కుక్కల ఆస్పత్రిని రద్దు చేయాలని ధర్నా



మాట్లాడుతున్న దయ్యాల నర్సింహ

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో కుక్కల ఆస్పత్రిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆ గ్రా మంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడు తూ పట్టణాల్లో గ్రామంలో సర్వేనెంబర్ 28 లో కుక్కలకు సంబంధించిన ఆసుపత్రిని గ్రామసభ తీర్మానం లేకుండా పాలకుల ఇష్టానుసారంగా ము న్సిపల్ అధికారులకు భూములు ఇవ్వడం జరిగిం దని, అధికారులు కుక్కలకు సంబంధించిన నిర్మిం చడం జరిగిందని, కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రా మాల్లో, పట్టణాల్లో కుక్కలను పట్టుకొచ్చి ఈ గ్రామంలో విడిచిపెట్టడం వల్ల గ్రామ ప్రజలపై గొర్రెలపై దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. కొన్ని కుక్కలు ఆ ప్రాంతంలో చనిపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నా రు. ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో నాగపురి దేవెందర్, గోమారి ఎల్లారెడ్డి, బూర్గు మణికంఠ గౌడ్, ర్యాపాక కష్ణ, బండి శ్రీనివాస్, రంగ నారాయ ణ, శంకరాచారి, నాగపురి కొండల్, దుర్గం నర్సిం హ, ఉడుత శ్రీను, నాగపురి సత్యనారాయణ, రంగ స్వామి పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి

రామన్నపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ జేపీ సత్తా చాటాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలం లోని సిరిపురం గ్రామంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడ పకు తీసుకెళ్లి పార్టీ విధానాలను వివరించి సభ్యత్వా న్ని అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగు లయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ మదూరి ప్రభాకర్ రావు, మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, శివ క్రిష్ణ, వనం అంజయ్య, మధుకర్‌రెడ్డి, స్వామి, విశ్వ నాథం, రమేష్, పొట్టబత్తుల వెంకటేశం, మూడు దుడ్ల రమేష్, మేడి సంతోష్, నాగేంద్రాచారి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోటకొండూర్: మండల కేంద్రంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సంఘం మండల కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల కమిటీ ఎన్నికలను నిర్వహించారు. మండల గౌరవ అధ్య క్షుడిగా దేవరాజు స్వామి, మండల అధ్యక్షుడిగా అంగడి యాదగిరి, ఉపాధ్యక్షులుగా దేవరాజు పోషయ్య, ఆంజనేయులు, దేవరాజు మహేష్, ప్రధాన కార్యదర్శిగా బొలుగుల రమేష్, బొలుగుల న ర్సింగరావు, సహాయ కార్యదర్శిగా అంగడి నరే ష్, కోశాధికారిగా బానపురం రమేష్ ఎన్నికయ్యా రు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు మాను పాటి కృష్ణ, దేవరామ సాయిలు, అంగడి భిక్షపతి, అంగడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

యాదగిరిగుట్ట రూరల్: వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని యాద గిరిగుట్ట ట్రాఫిక్ సీఐ వై. కృష్ణ అన్నారు. సోమ వారం హైదరాబాద్–వరంగల్ ప్రధాన జాతీయ రహదారిలో, యాదగిరిగుట్ట మండ లం వంగపల్లి గ్రామం వద్ద పలువురి వాహన దారులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా వాహనాలు నడిపేటప్పుడు తీసు కోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. కారులో ప్రయాణాలు చేసేవారు సీటు బెల్టు తప్పనిస రిగా పెట్టుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారు లు హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఐ గంటా రాజు, బిక్షపతి, శ్రీకాంత్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గంజాయికి బానిస కావొద్దు

బొమ్మలరామారం(తుర్కపల్లి) : మత్తు పదా ర్థాలు, గంజాయికి యువత బానిస కావొద్దని ఎస్ఐ తక్యూద్దీన్ అన్నారు. తుర్కపల్లి మండ లంలోని దత్తాయిపల్లి గ్రామ చౌరస్తాలో సోమ వారం గంజాయి నివారణపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పిల్లల భవిష్యత్ తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంద న్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి యువత తమ అమూల్యమైన భవిష్యత్‌ను కోల్పోతున్నారని తెలిపారు. గ్రామాల్లో గం జాయి వినియోగంపై ఎలాంటి సమాచారం ఉ న్నా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

పలువురికి సన్మానం

మోత్కూరు : ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన అన్నెపు క్రాంతి, మొన్నారం ఉమేష్‌చంద్ర, చిప్పలపల్లి శోభారాణిలను సోమవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమం లో టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్య దర్శి ఎన్నారం సత్తయ్య, సోమేశ్వర్, సుబ్రహ్మ ణ్యశర్మ, దర్శనం వెంకన్న, తొర్ర ఉప్పలయ్య, దడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

భువనగిరి రూరల్ : భువనగిరి నూతన తహ సీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్ రెడ్డిని సోమవారం సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయ నను శాలువాతో సన్మానించారు. కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీటీసీ ఉడుత శారద ఆం జనేయులు, పాల సంఘం మాజీ చైర్మన్ జిన్న నర్సింహ పాల్గొన్నారు.

మెడికల్ సీటు సాధించిన విద్యార్థినులకు..

భూదాన్‌పోచంపల్లి : ఎంబీబీఎస్ (నీట్) ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందిన మండలంలోని ఇంద్రి యాల గ్రామానికి చెందిన విద్యార్థినులు సుర్వి శ్రీమౌనిక, ఎదునోజు ఐశ్వర్యలను సోమవారం మాజీ సర్పంచ్ బండి కృష్ణగౌడ్ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎర్ర వెంకటేశ్, గడ్డం శ్రీనివాస్, గంగపురం జంగయ్య, గరిసె జంగయ్య, మాకోలు రాజశే ఖర్, శెట్టి శివాజీ, శనిగారం మణి, రెవెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శత ఘటాభిషేకం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని దుబ్బాల గ్రామంలో అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత వద్ద సోమవారం ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శం కరనందా స్వామి ఆధ్వర్యంలో శత ఘటాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం నుంచి రామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రసాదాన్ని పం పిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహ కులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

యాదగిరిగుట్ట: పట్టణంలోని చిక్కిళ్ల అనిత భర్త ఆంజనేయులు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. చిక్కిళ్ల అనిత స్నేహితులు సోమ వారం ఆమెను పరామర్శించి రూ. 31వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో గుడ్ల నరేష్ కుమార్, బోగ రమేష్, హేమ లత, విజయలక్ష్మీ, స్వప్న, శివగీత, సున్నం నరే ష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 21, 22, 23తేదీల్లో భద్రా ద్రికొత్తగూడెంలో నిర్వహించనున్న ఐద్వా రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్‌ను సోమవారం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారు రామేశ్వరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.హ ర్షియ, రొడ్డ అండాలు, రేష్మ, జయమ్మ, యాదమ్మ, శారద పాల్గొన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా

భూదాన్‌పోచంపల్లి : వ్యక్తిగత కారణాలతో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డికి రాజీనామా లేఖను పం పించనున్నట్లు తన రాజీనామాను ఆమోదిం చాలని ఆయన కోరారు. పార్టీ గెలుపు కోసం పనిచేసి, పదవీరాని కొత్తవారికి అవకాశం ఇవ్వాలన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వలిగొండ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు సోమవారం మండలకేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిశారు. ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా చొరవ తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సం గిశెట్టి క్రిస్టఫర్, జోగు అంజయ్య, నోముల శం కర్, గంగదారి సత్తయ్య, మల్లం వెంకన్న, శ్రీనివాసచారి, ఏ స్వామి,గంధముల గోపాలు, కదిరేని స్వామి, గట్టు సుధాకర్, మంటి లిం గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవకులుగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు సేవకులుగా పనిచేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు పూస బాలకిషన్ జన్మదినం సంద ర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడని ఏ అంశాన్ని తాను ఒప్పుకోనని, అవసరమైతే ఎమ్మెల్యే పదవిని, పార్టీని కాదని ప్రజల పక్షాన పోరాడుతానన్నారు. రామన్నపేటలో సిమెంట్ పరిశ్రమకు ఏర్పాటుకు వ్యతిరేకంగా చట్టబద్ధంగా జరుగుతున్న ఉద్యమానికి తన సం పూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల ఆవేదనను సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అదానీ కంపెనీవారు భూములు కొనుగోలు చేసే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేదన్నారు. అనంతరం పూస బాలకి షన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గం గుల క్రిష్టారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, గర్దాసు శ్రీనివాస్, కూనూరు గోపాల్, గంపల రాంచంద్రా రెడ్డి, ఎండీ జమీరొద్దిన్, పెద్దగోని వెంకటేశం, కాటి పల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

రామన్నపేట : మండలంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవాలని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జెల్లెల పెంటయ్య పిలుపు నిచ్చారు. సిమెంట్ పరిశ్రమ ఏర్పాటును నిరసిస్తూ మండలంలోని వెల్లంకి గ్రామంలో సోమవారం నిర సన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఈ నెల 15న రామన్నపేటలో నిర్వహించనున్న అవగాహన సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేక అశోక్ రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెళ్ల నర్సింహచారి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, పున్న వెంకటేశం, ఆవ నగంటి నాగేష్, గంజి నర్సింహ, మదూరి వెంకటే శ్వర్‌రావు, కన్నెబోయిన రాజలింగం, కరెకంటి నరే ష్, పోచబోయిన స్వామి, బర్ల గణేష్, నకిరేకంటి నరేందర్, తాటిపాముల కిరణ్, ఎడ్ల సురేందర్‌రెడ్డి, ఆవనగంటి స్వామి, లక్ష్మయ్య పాల్గొన్నారు.

అవగాహన సదస్సును జయప్రదం చేయాలి

రామన్నపేట : సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలపై ఈ నెల 15న నిర్వహించనున్న అవగాహన సదస్సును జయప్రదం చేయాలని కాం గ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి కోరారు. సోమవారం రామన్నపేట అతిథిగృహం లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లా డారు. పరిశ్రమ ఏర్పాటు వల్ల కలిగే అనర్థాలపై పర్యావరణ నిపుణులతో అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు. అవగాహన సదస్సుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావే శంలో పర్యావరణ పరిరక్షణవేదిక కన్వీనర్ జెల్లెల పెంటయ్య, కోకన్వీనర్ ఎండీ రెహాన్ వివిధపార్టీల నాయకులు మేక అశోక్‌రెడ్డి, గంగుల వెంకటరాజి రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఊట్కూరి నర్సింహ, బొడ్డుపల్లి వెంకటేశం, ఫజల్‌బేగ్, ఎండీ నాజర్, ఎం డీ జమీరొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ పెంచాలి

యాదగిరిగుట్ట రూరల్: అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగుల పింఛన్‌ను తక్ష ణమే పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట మండల కేంద్రం లో సోమవారం ఏర్పాటు చేసిన ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర 4వ మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ అమలు చేయాలన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులకు ప్రత్యేక అలవెన్స్‌లను కల్పించాల న్నారు. సదరం క్యాంపుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగు లకు రిజర్వేషన్ అమలు చేసే విధంగా చర్యలు తీసు కోవాలన్నారు. అంత్యోదయ రేషన్ కార్డు కింద 35 కిలోల బియ్యాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, మెరుగు బాబు, పోశెట్టి, నరసింహ, రంగ సంతు, రాణి, రాజు, ఎస్‌కె. మునీర్, విజయ్ కుమార్, లక్ష్మీ నారాయణ, వెంకటేశం, మహేష్, కనకయ్య, బాలయ్య, శ్రీ కృష్ణ పలువురు నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి


చౌటుప్పల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ప్రైవేటు కళాశాలల యజమానులు, అధ్యాపకులు


మోత్కూరు : నిరసన తెలుపుతున్న అధ్యాపకులు

మోత్కూరు : మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మోత్కూరులో శ్రీ సం తోష్ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో కళాశాలలను నిర్వహించలేక పోతున్నామన్నారు. కార్యక్రమంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ చాగోని సత్యం గౌడ్, సంతోష్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.విజయ్‌కుమార్, సాయిరాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహ, డైరెక్టర్ రాజు, లెక్చరర్లు యాకస్వామి, ఇస్తారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్రైవేటు కళాశాలల యాజమాన్యం, అధ్యాపక బృం దం ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ హరికృ ష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల శంకర్, భీమిడి సుభాష్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, రాములు, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, కార్యదర్శి లావుడియ రాజు సోమవారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు రాకపోవ డంతో విద్యార్థులతో పాటు కాలేజీల యాజమాన్యా లు కూడా ఇబ్బందులు పడుతున్నాయన్నారు. కళాశాలల యాజమాన్యాలతో చర్చించి పేద విద్యా ర్థులు నష్టం కలుగకుండా చూడాలన్నారు.

బీమా సౌకర్యం కల్పించాలి

బొమ్మలరామారం : అసంఘటిత రంగ కార్మికు లకు బీమా సౌకర్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన భవన నిర్మా ణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదంలో గాయపడితే మెరుగైన వైద్యం అందించాలన్నారు.ని ర్మాణ పనుల్లో మృతి చెందిన కార్మిక కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, సాయి లు, రాములు నగేష్, రాజప్ప,శ్రీనివాస్, పద్మ ,క విత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న రైతుసంఘం నాయకులు

చౌటుప్పల్ : ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ రైతుసంఘం ఆధ్వర్యం లో సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సురేంద్రశర్మకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా రైతుసంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ కొను గోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతు లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులను ప్రైవేటు వ్యాపా రులను ఆశ్రయించి నష్టపోతున్నారన్నారు. తక్షణమే పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారం భించి ప్రభుత్వ మద్దతు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చీరిక సంజీవ రెడ్డి, ఎండి.పాష, చెన్నబోయిన వెంకటేశం, చప్పిడి లక్ష్మారెడ్డి, కొండె శ్రీశైలం, ఆకుల ధర్మయ్య, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, జక్కిడి గోపా ల్‌రెడ్డి, జంగయ్య, పరమేష్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రోగుల రద్దీ


ఓపీ విభాగం వద్ద బారులుదీరిన రోగులు

భువనగిరి : జిల్లా కేంద్ర ఆస్పత్రికి సోమవారం రోగుల తాకిడి పెరిగింది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో ఓపీ వద్ద రోగులు బారులుదీ రారు. ఓపీ విభాగం వద్ద రెండు కౌంటర్లే ఉండటం తో వృద్ధులు, చిన్నారులతో వచ్చిన మహిళలు ఇబ్బందులు పడ్డారు. గంటకు పైగా లైన్‌లో నిరీక్షిం చాల్సి వచ్చింది.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


సరస్వతి దేవి విగ్రహానికి పూజలు చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి 1996–97బ్యాచ్ పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతి దేవి విగ్రహానికి పూలమా లలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల అభి వృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చెరుకు విష్ణు, నోముల వెంకట్ రెడ్డి, కోరె బీరప్ప, లోడి రామకృష్ణ, నరేష్, చంద్రశే ఖర్, నాతి మల్లేశం పాల్గొన్నారు.

దుర్గాదేవి శోభాయాత్ర

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం, రాయగిరి, వడాయిగూడెం, వడపర్తి, హన్మాపురం గ్రామాల్లో దుర్గామాత శోభాయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ జిల్లా నాయకుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమా ల్లో తాజా మాజీ సర్పంచ్ ఎలిమినేటి కష్టారెడ్డి, చిం దం మల్లికార్జున్, కపానగరం ఫనిందర్, దయ్యాల మల్లేష్, నర్సింహ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండా పురం గ్రామంలో నెలకొల్పిన దుర్గామాతకు సోమ వారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, కౌన్సిలర్ దబ్బెటి విజయ రమేష్, రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ మన్నె రేవతి, ఎంఈవో అగ్గిరాములు, భక్తులు నీలం వెంకటేషం, మన్నె శివకుమార్, మన్నె బాలు, ప్రకాష్, యాకస్వామి, వెంకటేశ్వర్లు, రామానుజన్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: దేవీ శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా గుజ్జ గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవీ శోభాయాత్రను శోభాయమానంగా నిర్వ హించారు. దుర్గాదేవికి మహిళలు వడిబియ్యం పోశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో నెలకొల్పిన దుర్గా దేవి శోభాయాత్రను సోమవారం వైభవంగా నిర్వ హించారు. అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం పోసి ప్రత్యేక పూజలు చేశారు.


భువనగిరిరూరల్ : దుర్గాదేవి శోభాయాత్రలో పాల్గొన్న మహిళా భక్తులు

సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు



చౌటుప్పల్ : మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

చౌటుప్పల్ : మాజీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. పట్టణ కేంద్రం లో సోమవారం జరిగిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నో రకాల సమస్యలపై పోరాడిన సాయిబాబాను అర్బన్ నక్సలైట్‌గా ముద్రించడం దుర్మార్గమన్నారు. ఈ సమావేశంలో బండారు నర్సింహ, అవ్వారు రామేశ్వరి, ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, శ్రీను, పర్నె ధర్మారెడ్డి, చీకూరి ఈదయ్య, ఊషయ్య, బొడ్డు అంజిరెడ్డి, పాం డు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

సంస్థాన్ నారాయణపురం: సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యద ర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. సోమవారం చిమిర్యాల గ్రామంలో నిర్వహించిన సీపీఎం 12వ గ్రామ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీల ఎంపికలో రాజకీయ జోక్యం వద్దని సూచించారు. రాజకీయ పార్టీలతో సంబం ధాలు లేకుండా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నారు. గ్రామశాఖ నూతన కార్యదర్శిగా సుర్వి కిరణ్, మహిళా కార్యదర్శిగా మల్లెపెల్లి లలితలను ఎన్నుకున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలో పూర్త యిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వ హించారు. అనంతరం తహసీల్దార్ మహేందర్‌రెడ్డి తో పాటు పోచంపల్లికి వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కోట రాంచంద్రారెడ్డి, మధు, లక్ష్మయ్య, దుబ్బాక జగన్, శివ, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలంలోని ముద్దాపురం గ్రామా నికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సూది నర్సిరెడ్డి మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, భూక్యా భీమా నాయక్, జనార్దన్ రెడ్డి, నూతి రమేష్, అనంత రెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పొడిచేడు గ్రామానికి చెందిన ఎర్ర లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృ తి చెందింది. సోమవారం మృతురాలి కుటుం బాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు దీటి సందీప్ పరామర్శించారు. బాధిత కుటుంబానికి బి య్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్య క్రమంలో బీజేపీ నాయకులు రామకృష్ణ, రచ్చ కన కయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలోని మండల పుండ రీకం ఇటీవల మృతి చెందాడు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మృతిడి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మురహరి, వెంకటయ్య, వం గరి శివకుమార్, వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలానికి చెందిన గిరిబోయిన మల్కయ్యకు చెందిన హార్డ్‌వేర్ ఎలక్ట్రికల్ షాప్ ఇటీవల ప్రమాదవశాత్తు దగ్ధమైంది. సోమవారం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట బోయిని ఝాన్సీ, ఎల్లయ్య, చెక్క వెంకటేష్, జోరుక ఎల్లేష్, నర్సింగరావు, పేర బోయిన కార్తీక్, మారబోయిన భాస్కర్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

● తిరుగు ప్రయాణం తిప్పలు


ఆత్మకూరు(ఎం) : ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్న ప్రయాణికులు

భువనగిరి /ఆత్మకూర్(ఎం) : దసరా పండు గకు సొంతూళ్లకు వచ్చిన ప్రజలు తిరుగు ప్రయాణం కావడంతో సోమవారం భు వన గిరి బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడిం ది. బస్సులు సకాలంలో రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పల్లెవెలుగు బస్సులను సైతం ఎక్స్‌ప్రెస్ బోర్డులతో నడపడంతో ఆర్డినరీ బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి నిరీక్షించారు. పలు మండలాలు, గ్రా మాల స్టేజీల వద్ద ఆపకుండానే వెళ్లిపోయారు. దీంతో ప్రయాణికులు ప్రజలు ప్రైవేట్ వాహ నాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.


భువనగిరి బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు